# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 3 అక్టోబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## గ్రామాలలో మొదలైన బతుకమ్మ సంబురాలు

**భీమదేవరపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు మొదలైనాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆడపడుచులంతా బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9వ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.ప్రకృతిని పూజించే పూల పండుగగా ప్రసిద్ధిగాంచిన ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ.

## బతుకమ్మ ఎంగిలిపూల సంబరాల్లో.. పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపా లిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ 23వ డివిజన్ కొత్తవాడలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా తొలిరోజు (ఎంగిలిపూల బతుకమ్మ) వేడు కను పురస్కరించుకొని వరంగల్ కొత్తవాడ తోట మైదానంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండ సురేఖ తో కలిసి పాల్గొని బతుకమ్మ ఆడిన నగర మేయర్ గుండు సుధారాణి, వరంగ్ల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి, కాంగ్రెస్ పార్టీ మహిళా మణులు, స్థానిక మహిమలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో పెట్టినవి అసభ్య పోస్టులు

- తెలంగాణ మహిళ లోకానికి జరిగిన అవమానంగా భావిస్తూ మడికొండ పిఎస్ లో ఎమ్మెల్యే, చైర్మన్ జంగా రాఘవరెడ్డి పిటిషన్



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 (నినాదం న్యూస్) :** గత మూడు రోజులు క్రితం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ కి జరిగిన అవమానం, తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానంగా భావిస్తూ అసభ్యకరంగా పోస్ట్ చేసిన వారిపై కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ల మీద బుధవారం మడికొండ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లతో కలిసి పిటిషన్ అందజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, చైర్మన్ జంగా రాఘవరెడ్డి.అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసభ్య పోస్టులను ప్రొత్సహిస్తున్న బిఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు జాగ్రత్త అని వారు హెచ్చరించారు.ఒక మహిళ ప్రజా ప్రతినిధి ఇలా ట్రోల్ చేసే వారిని ప్రోత్సహిస్తూన్న బుద్ధిలేని దదమ్మలు హరీశ్ రావు, రకుల్ రావు (కేటీఆర్ ) లను వెంటనే కఠినంగా శిక్షించాలని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖపై ట్రోలింగ్ జరగడంపై హరీశ్ రావు ఒక ట్వీట్ పెట్టి వదిలేయడం కాదని, వారే స్వయంగా పోస్ట్ పెట్టిన వారినీ తీస్కొని వచ్చి పోలీస్ వారికి అప్పచెప్పి క్షమాపణ చెప్పాల్సిందే అని ఆయన అన్నారు.అలాగే గతంలో మంత్రి సీతక్క పై, పొన్నం ప్రభాకర్ పై కూడా బిఆర్ఎస్ మీడియా తప్పుడు పూతల పూసింది అయినా వేరే ఆగడాలు మితిమీరుపుతున్న సందర్భంగా వీరిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారిని దుమ్ము దులుపుతారని బహిరంగంగా హెచ్చరించారు. బిఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత మీ పార్టీ సోషల్ మీడియా కోసం చాలామందిని నియమించుకొని తప్పుడు పోస్టులు పెడుతున్నారని, ఇలాంటి తప్పుడు రాతలు, వెకిలి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మహిళా నాయకులను కించపరిచే ప్రయత్నం చేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని కేటీఆర్, హరీష్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు విజ్ఞాన ఆర్జనకు దోహదపడతాయి

- శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి అవధూత ప్రార్థన మందిరాన్ని ప్రారంభించిన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సైల్ నెంబర్ 14 (నినాదం న్యూస్) :** శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి అవధూత ప్రార్థన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు శాంతి సౌభ్రాతృత్వంతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించేలా దేవతలు ఆశీర్వాదాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు మానసిక ప్రశాంతతకు, విజ్ఞాన ఆర్జనకు దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి , సొంటి రెడ్డి పున్నా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ ఎస యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి అక్టోబర్ 2 (నినాదం) :** ప్రతినిధి మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేటలో గల గాంధీ విగ్రహం వద్ద మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జాతి పిత ,బాపూజీ మహాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, డీసీ మోహన్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతిపితకు ఘన నివాళ్ళు అర్పించి ,గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసి, పారిశుధ్య కార్మికులను సత్కరించి, మొక్కలు నాటిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. స్వాతంత్రం అనుభవిస్తున్నామంటే అది ఆ మహాత్ముడి కృషి ఫలితమే అని సత్యాగ్రహం ,అహింస ,నిజాయితీ వంటి మార్గాలను ఎంచుకొని అటువైపుగా ప్రజలను భాగస్వామ్యం చేసి మన దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని గాంధీ తెలియచేసారు. మహాత్ముడు చూపిన బాటలో అందరు నడవాలని, గాంధీ చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి అని పిలుపునివ్వడం జరిగినది . శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని , ప్రతి ఒక్కరు మహాత్ముడి ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుంది అని ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, రవి కుమార్, కనకరాజు, మహేష్ , నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్!



**నారాయణపేట జిల్లా ప్రతినిధి: (నినాదం న్యూస్) :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆహింస దినంగా జరుపుకుంటారు. సత్యం, అహింస సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని, నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. దేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు కలిసి మెలిసి ఉండాలని సంకల్పించిన గొప్ప మానవతావాది గాంధీజీ. అలాంటి గొప్ప నాయకుని ఆదర్శంగా తీసుకుని మనము ప్రజలకు సేవ చేయాలని, కష్టపడే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు మంచి సేవలు అందించాలని, దైనందిన జీవితంలో ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం తప్పకుండా చేయాలని అప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండి విధులు నిర్వర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నారాయణపేట జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(డిఎఆర్) ఎండి. రియాజ్, ఆర్ఐ నరసింహ, ఎస్సై లు శివ శంకర్, సునిత, పోలీసు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పర్యటన వివరాలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 (నినాదం న్యూస్) :** వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం పరిధిలోని చౌటుపల్లి గ్రామంలో ఉదయం 09:30 గం.ల పాక్స్ నూతన భవనం సుమారు 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం. రెండు 500 ఎంటి గోడౌన్స్ సుమారు 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం.పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2కోట్ల రూపాయల తో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం.కొంకపాక నుంచి జమాల్ పురం వయా వడ్లకొండ చెరువు వరకు 2 కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం.జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం.పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2 కోట్ల రూపాయలు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం.అనంతరం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో వేసే రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం. అనంతరం నుంచి లోహిత వరకు 1కోటి 80లక్షల రూపాయలతో వేసే రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిలుగా ఎంపి కడియం కావ్య, టేస్కాబ్ ఛైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్రైజ్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు



**సూర్యపేట, అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** కీతవారిగూడెం గ్రామంలోని సన్రైస్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. టీచర్లు, విద్యార్థినిలు ప్రత్యేక అలంకరణలో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ప్రిన్సిపల్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, పండుగ విశిష్టతను తెలిపి,బతుకమ్మ అందరినీ ఆశీర్వదించి వెలుగు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిష్మా, భవాని, సంపూర్ణ, అరుణ, ప్రత్యూష విద్యార్థులు పాల్గొన్నారు

## గాంధీజీ ఆశ సాధన కోసం
# అందరం కృషి చేద్దాం

- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**అల్వాల్, అక్టోబర్ 2( నినాదం న్యూస్) :** గాంధీజీ ఆశయ సాధన కోసం అందరం కలిసి కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గాంధీ జయంతి జన్మదిన పురస్కరించని అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్లోని గాంధీనగర్ లోని జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 135 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, చంద్రశేఖర్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్, మధు, సీనియర్ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు

## దేవీ నవరాత్రి ఉత్సవాలను
# శాంతియుతంగా జరుపుకోవాలి

- **జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్!**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్) :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను నారాయణపేట జిల్లాలో మొత్తం 146 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దుర్గామాత విగ్రహాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంటపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24/7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేయు సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. దుర్గామాత పూజలకు, సందర్శనానికి వచ్చే ప్రజలకు మహిళలకు, యువతులకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్స్ ఏర్పాటు చేయాలని, మంటపాల దగ్గర కరెంటు ప్రాబ్లం లేకుండా వైర్లు కిందకు వేలాడకుండా జాగ్రత్తలు పాటించాలని, మంటపాల దగ్గర ఏలాంటి అగ్ని ప్రమాదలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాద నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాలు దగ్గర, కాలనీలో నిర్విరామంగా పోలీసు పెట్రోలింగ్, బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. మంటపాల దగ్గర వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్తగా, అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించడం జరిగిందని, డీజే లకు ఎలాంటి అనుమతి లేదు అని, చిన్నపాటి లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రి 10 గంటల వరకు స్పీకర్లను బంద్ చేయాలని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం రోజు వారి వారి అనుకూల ప్రకారం వారికి దగ్గరలో ఉన్న బావులు, చెరువులలో, కాలువలలో మొదలగు చోట్ల వేసేటప్పుడు పెద్దవారు మాత్రమే ముందుకు వెళ్లి విగ్రహాన్నివేయాలని చిన్నపిల్లలని దగ్గరికి చెరువుల దగ్గరకి రానీయరాదని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయరాదని ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరాదని ఎస్పీ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ప్రజాప్రతినిధులతో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి భారత స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్,సురేష్ రెడ్డి,గాజుల సుజాత,రాఘవేంద్ర రావు,కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



# ప్రతీ కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే షురూ

- **పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పక్కా ప్రణాళికతో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే అమలు**
- **ఇందుకుగాను జిల్లాలో( 11) బృందాల ఏర్పాటు**
- **డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేకు ప్రజలు సహకరించాలి**
- **జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 2( నినాదం న్యూస్ ) :** మెదక్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ఉద్దేశించి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు. సర్వే చేపట్టడంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ మెదక్ జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెదక్, నర్సాపూర్ ఈ సర్వే చేపట్టేందుకు బృందంలో (04) అధికారులు చొప్పున 11 బృందాలు సీనియర్ అధికారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలో శంకరంపేట ఆర్ మండలం కామారం గ్రామంలో, మెదక్ మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ -20 దేహెరా మున్సిపాలిటీ పరిధిలో , నర్సాపూర్ నియోజకవర్గంలో గొల్లపల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో వార్డ్ నెంబర్ 8 హనుమాన్ వీధి ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ప్రారంభిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వహణ 11 బృందాలు అత్యంత పారదర్శకంగా ఈ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ సర్వే నిర్వహణకు వచ్చిన బృందాలకు ప్రజలు వారి కుటుంబాలకు సంబంధించిన అన్ని వివరాలు అధికారులకు సమగ్రంగా అందజేయాలని చెప్పారు. ఈ డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేకు విజయవంతంగా నిర్వహణకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**అల్వాల్, అక్టోబర్ 2( నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన ఫోరం జనరల్ సెక్రటరీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి, హనుమంతరావు, మరియు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం




**అల్వాల్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** పరిసరాలు ఎంత పరిశు భ్రతంగా ఉంటే అంత ఆరోగ్యంగా ఉంటామని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.స్వచ్ఛత ఈ సేవ 24 కార్యక్రమం ప్రతి పౌరుడు శుభ్రత పాటించాలని విస్తృతంగా మొక్కలు నాటాలని పర్యావరణ రక్షించుకోవాలని చెత్తను బహిరంగంగా వేయొద్దని రిక్షా లోనే వేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా.పారిశుద్ధ కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ హెచ్ ఓ రజని సానిటరీ సూపర్వైజర్ సామాజిక కార్యకర్త భోగ విష్ణుమూర్తి, సురేందర్ రెడ్డి, చిత్తారి ఎస్ ఎఫ్ ఏ లు వెంకటేష్, పురుషోత్తం ,వెంకటరామిరెడ్డి, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి



**అల్వాల్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్లో అల్వాల్ కార్పొరేట్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు పిచ్చారు ఈ కార్యక్రమంలో డోలి రమేష్,. శరణగిరి జావిద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆల్వాల్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో

## భారతీయ కళా మహోత్సవం

**అల్వాల్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** అల్వాల్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఈనెల అక్టోబర్ 29 నుండి సెప్టెంబర్ 6 వరకు జాతీయ కళా మహొత్సవం జరగనున్నాయి 8రాష్ట్రల నార్త్ – ఈస్టర్న్ ఇండియా కు చెందిన కలకారులతో ఈ మహొత్సవాలు రాష్ట్రపతి భవన్, నార్త్ –ఈస్టర్న్, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆఫ్వేర్యం లో నీవహించబడుతున్న భారతీయ కళా మహొత్సవాలు అక్టోబర్ 29 నుండే ప్రారంభమైనాయని, సప్టెంబర్ 6 వరకు కొనసాగుతాయి.

# మహాత్ముడు చూపిన బాటలో నడవాలి

- మ్యూడిమాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులు అర్పించిన ఛైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్ 02( నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గొనె ప్రతాప్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల మండలం ముడిమ్యాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గొనె ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాతోనే ఫోటోకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధనలో గాంధీ పాత్ర మరువలేనిదని, భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడని కొనియాడారు.ప్రతీ ఒక్కరు ఆ మహనీయుడి ఆశయ సాధ నకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ ఎర్ర మల్లేష్.డైరెక్టర్లు పి రాములు.ఉపేందర్ సింగ్ రాఘవ రెడ్డి. నరేందర్.ప్రవీణ్ కుమార్ రెడ్డి.లక్మయ్య.మాధవ రెడ్డి బాలమ్మ.సునీల్. శివశంకర్ రెడ్డి సీఈఓ భరత్ మరియు రైతు సోదరులు సంగం సిబ్బంది పాల్నొరు అనంతరం సంఘం సర్వ సభ్య సమా వేశం నిర్వహించడం జరిగింది

# భారత ఖ్యాతిని, విఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన విరయోధులు



- గాంధీ లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులర్పించిన పీఆర్టీయూ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్:** సత్యము, శాంతి, అహింస సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన మహనీయులు మాత్మా గాంధీజీ అయితే మరొకరు దేశ సమగ్రతకు, సుపరిపాలనకు బాటలు వేసిన మహనీయులు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వికారాబాద్ మండల శాఖ తరుపున వికారాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ నందు భారత జాతి రత్నాలకు జయంతి నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ కడియాల చంద్రశేఖర్, వికారాబాద్ మండల అధ్యక్షులు చక్రాల కేదార్ నాథ్, ప్రధాన కార్యదర్శి పట్నం రాఘవేందర్, మండల బాధ్యులు, పూడూర్, ధారూర్, నవాబ్ పేట్ , బంట్వారం, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మరియు మునిసిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని దేవతగా పూజించే గొప్ప పండుగా బతుకమ్మ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్:** తెలంగాణా రాష్ట్ర ప్రజల సాంస్కృతిక ప్రతీకగా 'బతుకమ్మ' పండుగ ప్రసిద్ధి చెందింది. ప్రకృతిని దేవత గా భావించి ఈ పండుగను ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మహాలయ అమావాస్య నుండి మొదలుకుని తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. దసరా పండుగకు రెండురోజుల ముందు ఈ బతుకమ్మ జాతరను నిర్వహించుకుంటారు. పండుగ నేడు ఎంగిలి పూల బతుకమ్మ నుండి ఈ నెల 10 సద్దుల బతుకమ్మ అని జరూపుకోబోతున్నారు . అదేవిధంగా దసరా పండుగకి ముందు కలిసి రావడంతో ఈ రెండు పండుగలను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. అయితే ఇందులో బతుకమ్మ పండుగ మాత్రం తెలంగాణ వాళ్లకు మాత్రమే చాలా ప్రత్యేకమైంది. ఈ పండుగ శీతాకాలంలో తొలిరోజులలో రావడం వల్ల వాతావరణం పూలతో, నీటితో కొలువై వుంటుంది. అలాగే రకరకాల పండ్లు, పూలు కూడా ఈ కాలంలోనే చాలావరకు వీస్తాయి. ముఖ్యంగా ఇందులో బంతి, చేమంతి, గునుగు లాంటి చాలా ముఖ్యమైనవి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ఈ రంగురంగుల పువ్వులతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. వికారాబాద్ పట్టణం లోని సిద్ధార్థ స్కూల్ లో బుధవారం చాలా సందడిగా జరుపుకున్నారు. విద్యా శాఖ ఆదేశాల మేరా బుధవారం నుండి ఈ నెల 14వరకు దసరా సెలవులు ప్రకటించడంతో బతుకమ్మ తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ప్రారంభించినట్లు పాఠశాల యాజమాన్యం వేణు గోపాల్ రావు, బదరినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రిన్సిపాల్ మంజుల జాదవ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి పిల్లలకి మన సంస్కృతి, సంప్రదాయాలు అలవాటు కావాలి,స్త్రీ శక్తి బతుకమ్మ బతుకమ్మ పండుగ త్యాగాల నేపథ్యం నుంచి పుట్టింది. అందుకే బతుకమ్మ పాటలు చాలావరకు త్యాగానికి సంబంధించినవే ఉంటయి. ప్రాచుర్యంలో ఉన్న ప్రతీ కథలోనూ బతుకమ్మ ఆత్మబలిదానం చేసుకుంటుంది. చెరువు గండి పూడ్చడం, ఊరిని కాపాడటం ఇలా ప్రతి కథ నేపథ్యంలోనూ ఆడబిడ్డల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నమే ఉంటుంది. అందుకే బతుకమ్మను మహాలక్ష్మి అవతారంగా చెప్తుంటరు. బతుకమ్మ అంటే స్త్రీ శక్తిగా కొనియాడుతరు. అందుకేనేమో ఎప్పుడూ లేనంత సంతోషంగా, ఎన్నడూ చూడనంత శోభాయమానంగా ఆడబిడ్డల మొఖాలు బతుకమ్మనాడు కనిపిస్తుంటయి. అప్పుడు, ఆ క్షణాన వాళ్ల పాటల్లో స్వచ్ఛమైన హృదయం ప్రతిబింబిస్తది. ఇప్పుడు ప్రారంభమే బతుకమ్మతో చేస్తున్నంగానీ పూర్వం పూజ బొడ్డెమ్మతో పండుగను మొదలుపెట్టేటోళ్లు. పుట్టమన్ను తెచ్చి బొడ్డెమ్మను చేసి పెత్తరమాసనాడు బతుకమ్మ పండుగను మొదలుపెట్టి తొమ్మిదిరోజుల తర్వాత 'ఘనమైన పొన్నపువ్వే గౌరమ్మా గజ్జెలా వడ్డాణమే గౌరమ్మా' అని ఘనంగా సాగనంపే సంస్కృతి ఈ పండుగకు ఉంది అన్నారు.



# గ్రామాలలో మొదలైన బతుకమ్మ సంబరాలు

**భీమదేవరపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్)** :బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు మొదలైనాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆడపడుచులంతా బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9వ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ప్రకృతిని పూజించే పూల పండుగగా ప్రసిద్ధిగాంచిన ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ.

## స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ పాత్ర ఎంతో గొప్పది



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2( నినాదం న్యూస్ ) :** బ్రిటిష్ పాలకులను దేశం నుండి తరిమికొట్టడానికి జరిగిన స్వాతంత్రోద్యమ పోరాటంలో మహాత్మా గాంధీజీ పాత్ర ఎంతో గొప్పదని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ కొనియాడారు. బుధవారం మహాత్మా గాంధీ 155 వ ,జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గొప్ప పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ లాంటి ఆదర్శమూర్తినీ నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు , రియల్ ఎస్టేట్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి, మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టేటి కిరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న , కార్యదర్శి మంచాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి బానోత్ జానీ నాయక్, పర్వతం వెంకటేశ్వర్లు, జల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపుల బతుకమ్మ సంబురాలు

- **ఆడి పాడిన మహిళలు**



**కోదాడ,అక్టోబర్ 02 (నినాదం న్యూస్):** చందమామ.. ఒక్క జాములాయే చందమామ.. రామ రామరామ ఉయ్యాలో... రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మొదటి రోజు ఎంగిలిపువ్వు బతు కమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళ లు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు. చి న్నారులు, మహిళల కోలాటాల నృత్యాలు ఆక ట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మహిళ నాయకులు నూనె సులోచన, శైలజ ,కౌన్సిలర్లు ఉన్నారు.

# మున్సిపాలిటీలో కలపొద్దు

- **గాంధీ జయంతి సందర్భంగా దేవుని ఎర్రవల్లి గ్రామ ప్రజలు ఏకగ్రీవ తీర్మానం**



**చేవెళ్ల అక్టోబర్ 02 (నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి వెంకటయ్య అధ్యక్షత నగాంధీ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజాప్రతితులు ప్రజలు కలిసి గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామస్థులు అందరూ పాల్గొని దేవుని ఎర్రవల్లి గ్రామాన్ని చేవెళ్ల మునిసిపాలిటీలో కలపవొద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తమ గ్రామాన్ని చేవెళ్ల మునిసిపాలిటీ లో కలిపితే తాము ఉపాధిహామీ పథకం కొల్పోతమని, అదేవిధంగా రైతుల భూవిక్రయల్లో 30% ఆదాయ పన్ను కట్టాల్సి ఉంటుంది అని తెలిపారు, తమ గ్రామం చేవెళ్ల గ్రామానికి దూరంగా ఉన్న కారణంగా చేవెళ్ల గ్రామాన్ని మునిసిపాలిటీ చేసిన తమ యొక్క గ్రామాన్ని మునిసిపాలిటీలో కలపొద్దని గ్రామ పంచాయితీగానే కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింపుల సత్యనారాయణ రెడ్డి, మాణిక్య రెడ్డి, సామ రంగ రెడ్డి, చంద్రయ్య, మంగలి నర్సింహులు, సీ మల్ల రెడ్డి, ఏడిరే యాదయ్య, హరిజన్ శివాజీ, బస్తేపురం వెంకటయ్య, సుగుణమ్మ, కరికే సత్యం, కమల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి గ్రామ సెక్రెటరీ చంద్రకాంత్ పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన శాంతి సామరస్యం ద్వారా అన్ని సమస్యలకు పరిష్కార మార్గం



- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్:** భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని, స్వచ్ఛత కు పేరుగాంచిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాలలో, గ్రామాలలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావరానాన్ని పరిరక్షించాలన్నారు, గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, ఎస్సి కార్పోరేషన్ ఇడి బాబు మోజేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిప్రదాత.. జాతిపిత మహాత్మగాంధీ

- **మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**జవహర్ నగర్, అక్టోబర్ 2:నినాదం న్యూస్ :** స్ఫూర్తిప్రదాత జాతిపిత మహాత్మగాంధీ అని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుత పోరాటం చేసిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి , ఆర్వో ప్రభాకర్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## గాంధీ జయంతి వేడుకలు.

**మహాత్మ నీవు చూపిన దారిలో నడుస్తాం.**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య**



**జమ్మికుంట, అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్వతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపిన గొప్ప వ్యక్తి అని వారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా పోరాటం, విదేశీ వస్తువుల తిరస్కరణ గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహానుభావుడు మహాత్మా గాంధీ అని వారు ఈ సందర్భంగా కొనియాడారు.
ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వారి యొక్క ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు చేనేత దుస్తులు వాడాలని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో న్యాయవాది సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, యేగ్గని శ్రీనివాస్, దొంగల భాస్కర్, బుర్ర కుమార్ గౌడ్, దేవేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీ జీవన విధానం

## ప్రతి ఒక్కరికి ఆదర్శం

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**జగిత్యాల,అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ అన్నారు. బుధ వారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ పి రాంబాబు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని, గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కంణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్, పి రాంబాబు, బిసి వెల్ఫేర్ సాయిబాబా, ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్,అధికారులు, డి ఆర్ డి ఓ %ిు% డిపిఓ రఘువరన్, కలెక్టరేట్ సూపరిండెంట్స్ వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ

**ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**





**కాటారం అక్టోబర్ అక్టోబర్ 02 నినాదం న్యూస్:** కాటారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరె, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్, జెసి విజయలక్ష్మి ల తో కలిసి ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ ఆశయాలతో ముందుకు నడువాలని, మార్పు కావాలని ప్రజలు నన్ను గెలిపించారని శ్రీధర్ బాబు అన్నారు. మహాత్మా గాంధీ కి పూలదండలు వేసి నివాళులర్పించారు. కాటారం సొంత మండలంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్యులను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టే వరకు నిద్రపోని నాయకుడు గాంధీ

**గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, అక్టోబర్ 2(నినాదం న్యూస్ )** జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, పురుమల్ల శ్రీనివాస్, డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ మాట్లాడుతూ, వ్యాపారం పేరుతో ఈ దేశంలోకి చొరబడి పైశాచికత్వ చర్యలకు పాల్పడి దారుణమైన హింసతో 200 సంవత్సరాలు రాజ్యాన్ని ఏలిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి ఎన్నో ఉద్యమాలు సత్యాగ్రహాలు పోరాటాలు చేసి యావత్ భారత దేశ ప్రజలందరికీ ఒక ఉద్యమ నాయకుడిగా అండగా నిలిచిన అవిశ్రాంత పోరాట యోధుడు మహాత్మా గాంధీ అందుకే ఈ దేశంలో వారు నేటికీ జాతిపితగా కీర్తించబడుతున్నారు. వారి నేతృత్వంలో నాటి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి నేడు ఈ దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ వాయువులు పిలిచడానికి దోహదపడటం జరిగింది. నాటి దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల స్ఫూర్తితో మత ఛాందసవాదుల నుండి అహింసవాదుల నుండి అసాంఘిక శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మైన మేమంతా కంకణ బద్ధులమై పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి ,వెన్న రాజమల్లయ్య, విక్టర్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సలీముద్దీన్, ఎండి అజీమ్, కంకణాల అనిల్, పడి శెట్టి భూమయ్య, ములకల ప్రవీణ్, అమీర్, మెతుకు కాంతయ్య, వంగల విద్యాసాగర్, నిహాల్, నాగుల సతీష్, దన్న సింగ్, ఎండి చాంద్, మూల జయపాల్ ,మాదాసు శ్రీనివాస్, వెన్నం రజిత, చింతల్ కిషన్, ఇన్నారెడ్డి, శకుంతల ,పొలాస వాసు, పర్వత మల్లేశం, పోరండ్ల రమేష్ ,దామోదర్, కోడూరు రవీందర్ గౌడ్, సుదర్శన్, మారంపల్లి లక్ష్మీనారాయణ ,మమత, సర్రిల్ల రతన్ రాజు ,హస్తపురం తిరుమల ,హుజూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మహా సభకు పారమిత విద్యార్థికి ఆహ్వానం



కరీంనగర్, అక్టోబర్ 2(నినాదం న్యూస్ ): పారమిత టెడ్ క్లబ్ విద్యార్థి కే. వర్షిణికి అమెరికాలో జరగబోయే టెడ్ -నెక్స్ట్ ప్రపంచ మహా సభకు అతిథిగా పాల్గొనడాని కి ఆహ్వానం అందిన సందర్భంగా విద్యార్థినిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టెడ్ క్లబ్ లో మాట్లాడి ఆ పోటీ మూడు అంచెలలో విజయం సాధించి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నుకోబడిన 18 మంది విద్యార్థులలో, కరీంనగర్ విద్యార్థి ఎన్నిక అయి ఈనెల 22 నుండి 24 వరకు వందశాతం అమెరికా ఉపకార వేతనంతో భారత దేశం తరుపున అట్లాంటా జార్జియాలో జరిగే ఈ ప్రపంచ మహాసభలో ప్రాతినిథ్యం వహించడం కరీంనగర్ వాసిగా గర్వకారణంగా ఉందని చెప్తూ శ్రీ స్వామి వివేకానంద పాల్గొన్న చికాగో ప్రపంచ మహా సభను గుర్తు చేసుకుంటూ వర్షిణిని మరియొక వివేకానందగా పోలుస్తూ శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా విద్యార్థి వర్షిణి, తాను అమెరికాలో జరగబోయే ప్రపంచ మహాసభలో భారత దేశ కుటుంబ వ్యవస్థ, గురు శిశ్యుల పవిత్ర బంధం, పారమితలో జరిగే ప్రపంచ స్థాయి శిక్షణ భారతదేశ ఉన్నత సనాతన సంస్కృతి గురించి మాట్లాడతానని చెప్పింది.
ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల అధినేత డా ఇ. ప్రసాదరావు, పారమిత హెరిటేజ్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాములు కె. హన్మంత రావు, వర్షిణి తండ్రి కన్నా రమేష్ పాల్గొన్నారు.విద్యార్థిని వర్షిణిని పారమిత డైరక్టర్లు ప్రసూన, వినోదరావు, అనుకర్ కావు, రాకేష్ ప్రసాద్, రశ్మిత ప్రసాద్, ప్రాచీ, రమణ, వి. యు. ఏమ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయిలు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ లు అభినందించారు.

## సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్లో

# బతుకమ్మ సంబరాలు

**సంబరాల్లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్ :** వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్లో మంగళవారం నాడు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఉషారాణి పాల్గొని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థినీలు పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతిని ఆదరిస్తూ పూలను పూజిస్తూ తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మహిళలంతా కలిసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.స్త్రీ శక్తిని గౌరవించే పండుగ బతుకమ్మని తొమ్మిది రోజులపాటు తెలంగాణలో వైభవంగా నిర్వహించుకుంటారన్నారు.

## సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్:** మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని, గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన వడ్ల నందు, ఈకార్యక్రమంలో మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు బుజంగరెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు ఆశీరెడ్డి, గ్రామ యువ నాయకులు శ్రీనివాస్ ,పట్లోళ్ల నితీష్ రెడ్డి మరియు నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలిలి

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్.**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ అన్నారు, వికారాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్ లో స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, అనంత్ రెడ్డి, కల్కోడా నర్సింలు, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్తార్ షరీఫ్, నాయకులు వెంకట్ రెడ్డి, మాలే లక్ష్మణ్, మొముల రాజ్ కుమార్, రెడ్యానాయక్, షరీఫ్, ప్రవీణ్, నర్సింలు, చాపల శ్రీనివాస్, మల్లికార్జున గౌడ్, గంగులి, ముస్తఫా, అన్ని పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పిఆర్టియు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ ఫ్యామిలీ కార్డుపై సమీక్ష సర్వే కార్యక్రమం



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 2 (నినాదం న్యూస్ )** మెదక్ జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే నిర్వహణలో భాగంగా తాసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్, మున్సిపాలిటీ వార్డ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టుటలో భాగంగా జిల్లాలోని సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దార్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ వార్డు అధికారులకు డిజిటల్ ఫ్యామిలీ కార్డుసర్వే నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 3 వ తేదీ ఉదయం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి (డోర్ టు డోర్) పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనే రేపు ఉదయం 10 గంటల నుండి సర్వే ప్రక్రియ మొదలు కావాలన్నారు. ముందుగా గ్రామాలలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచుకుని ఆధారాలతో సిద్ధంగా ఉంటారని సర్వే నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ పరిశీలన మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా దాసరి హరిచందన (ఐఏఎస్) ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారి వారిని ప్రభుత్వ నియమించిందని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ఏ ఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను నివేదిక రూపంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనిఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని చెప్పారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వాహణలో ఇలాంటి సమస్యలు తలెత్తిన తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సంబంధిత మెదక్ జిల్లా మండల తాసిల్దారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పెద్దలను కోల్పోయిన మహిళలకు ఆర్థిక చేయూత





**కొడంగల్ నినాదం):** భారత జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ మండలం లోని విద్యావనరుల కేంద్రం ఆవరణ లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్వతంత్ర పోరా టం లో మహాత్మాగాంధీ పాత్రను,పోరాట పరి· మను, పోరాట శైలిని గుర్తుకు చేసుకున్నారు. ఆయన జీవితం భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. అనంతరం కుటుంబ పెద్దలను కోల్పోయిన వారి కుటుంబాలకు కిసాన్ బంధు సేవా సంస్థ వారి సహకారంతో బొంరాస్ పేట్ గ్రామానికి చెందిన అరుణ, భాగ్యమ్మ, కార్తికేయ, సిద్ధు కుటుంబాలకు రూ"12000 ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. గత12 సంవత్సరాలుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా అనేకమంది రైతు ఆత్మహత్యల కుటుంబాలకు, ఒంటరి మహిళలకు, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు తమవంతు తోడ్పాటును అందిస్తూ వస్తున్నామన్నారు. అనంతరం మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో డిఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన నలుగురు యువకులను అభినందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారిని అభినందించారు. అనంతరం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ఎస్. రాజేశ్ రెడ్డి గ్రంథాలయ ఛైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారిని పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. మున్ముందు మరింత మంచి స్థానం సంపాదించాలనీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, కన్వీనర్ గౌరారం గోపాల్, కార్యదర్శి అనిల్, శ్రీహరి రెడ్డి, కాశీపతి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్



**జమ్మికుంట, అక్టోబర్ 2 (నినాదం న్యూస్)+** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా హనుమాన్ టెంపుల్ ఏరియాలో మడిపల్లి క్రాస్ వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి పాల్గొన్నారు. సందర్భంగా దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రతి ఏరియాలో చిన్న బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం లైటింగ్ సౌండ్ బాక్సులు తాగునీరు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. బతుకమ్మ ఏర్పాట్ల విషయంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు కమిషనర్ అయాజ్ ప్రత్యేక చొరవ తీసుకొని మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేశారని ఆమె తెలిపారు. కౌన్సిలర్లు మున్సిపల్ స్టాఫ్ అందరూ పాల్గొని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగింది. పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఆకట్టుకునే విధంగా బతుకమ్మ పాటలు తో చక్కగా ఆడుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ వ్యాప్తంగా చిన్న బతుకమ్మ కు రాబోయే సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు చేయడం ప్రభుత్వానికి ధన్యవాదములు చెప్పారు. మున్సిపల్ పాలకవర్గానికి చైర్మన్ కి కమిషనర్ కి సిబ్బందికి జమ్మికుంట టౌన్ సిఐ రవి కి పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలగందుల స్వరూప శ్రీహరి పిట్టల శ్వేతా రమేష్ బొద్దుల అరుణ రవీందర్ దేశిని రాధా సదానందం మరియు కొత్తపల్లి పుర ప్రముఖులు మహిళా సోదరిమణులు పాల్గొనడం జరిగింది.

# హుస్సేన్ జన్మదిన వేడుకల సందర్భంగా వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం





**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**

**సురారం సాయిబాబా నగర్ లో ఘనంగా డాక్టర్ హుస్సేన్ జన్మదిన వేడుకలు.**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్)** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్ జన్మదిన వేడుకల సందర్భంగా సూరారంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు. అనంతరం డాక్టర్ హుస్సేన్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి డాక్టర్ హుస్సేన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల్లో ప్రజా సేవే లక్ష్యంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు వెంకటస్వామి, యూసుఫ్, ప్రభాకర్, మన్నన్, రవి, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యమే మా ఆయుధం, స్వాతంత్రమే మా హక్కు

**నిప్పు రాజేసిన ఉప్పు దండి యాత్ర.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు**

**ఘనంగా నివాళులు అర్పించిన శాసనసభ్యులు కాలే యాదయ్య, ప్రజా ప్రతినిధులు**



**చేవెళ్ళ అక్టోబర్ 02(నినాదం న్యూస్):** సత్యమే మా ఆయుధమంటూ గుప్పెడు మందితో సాగి, కోట్లాదిమందిని కదిలించిన ఉప్పు సత్యాగ్రహం యాత్ర దేశ స్వాతంత్రానికితొలి బీజం వేసిందని శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి గాంధీ మహాత్ముని జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఫొటకు పూలమాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కొరకు సత్యాగ్రహమే ఆయుధంగా చేసుకుని తెల్ల దొరలపై అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహాత్ముడు మహాత్మా గాంధీ అన్నారు. అహింస ఉప్పు సత్యాగ్రహం అనే ఆయుధంతో దేశ ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ తెల్ల దొరల గుండెల్లో వణుకు పుట్టించి,స్వాతంత్రం కోసం పోరాడి స్వాతంత్రం తీసుకువచ్చిన మహానుభావుడని,మహాత్ముడు చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ, పయనిస్తూ దేశాన్ని రాష్ట్రానికి ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో టి పి సిసి ప్రచార కమిటీ కన్వీనర్ సున్నపు వసంతం, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, మ్యాడిమాల టిఎస్పిఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మెన్ బేగరి రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి,చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్, గంగి యాదయ్య పడాల రాములు రామన్నగూడెం మాజీ సర్పంచ్ శంకర అలారం మాణిక్యం, కాజా పాషా అనీఫ్ ప్రజా,ప్రతినిధులు, ప్రజలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**వేడుకలకు హాజరైన కొలను హనుమంత రెడ్డి**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆ మహనీయునికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల132 డివిజన్, ప్రగతి నగర్ లలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మహాత్ముడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగద్గిరిగుట్ట 126



డివిజన్ లో ఏర్పాటుచేసిన రక్త దాన శిభిరంలో కులం హనుమంత రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దమ్మని శ్రవణ్ కుమార్, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్, రంగారావు, కోలన్ రాజశేఖర్ రెడ్డి, గణేష్, కృష్ణ రెడ్డి, నాగారాజు, సతీష్ బాబు, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, ఖలీమ్ ,బలప్ప, రఫాత్, రాంచందర్ నాయక్, వీర బాబు, మల్లికార్జున్, రవి, కృష్ణ గౌడ్, రషీద్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి మరియు మహిళా నాయకులు లక్ష్మి, చంద్రకళ, స్వాతి, కౌసల్య మరియు తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ లాల్ బహదూర్ శాస్త్రికి బిజెపి నాయకులు నివాళులర్పించిన



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రికి వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి, కేపీ రాజు, డాక్టర్ కొప్పుల రాజశేఖర్, పోకల సతీష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాజులరామారం డివిజన్, సుభాష్ చంద్ర బోస్ నగర్ లోని గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి, నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి అహింస మార్గాన్ని చూపిన గొప్ప మహనీయుడని, ఆయన చూపిన సత్య మార్గంలో నడిచి, ఆ మహాత్ముడి ఆదర్శాలను ఆచరణలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాం, జహంగీర్ భాయ్, బుచ్చిరెడ్డి, పద్మ, అశోక్, రవీందర్ రెడ్డి, ఎం పద్మ, రాధిక, శివ, నారాయణ, ఎం రవళి, పావని, రామ్మోహన్, హైమద్, రజాక్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత నవరాత్రి వేడుకలకు హాజరుకావాలని ఎంపీ ఈటెలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్, దేవేందర్ నగర్ నరసింహ బస్తి చివర వీధి లో ఏర్పాటు చేయనున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి లను స్థానిక నేతలు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ, జగదీష్, శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### గాంధీ ఆదర్శాలను
# భావితరాలకు అందించాలి
### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి:(నినాదం న్యూస్):** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆర్డీవో మధుమోహన్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి, అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ తదితర ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీజీ ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదన్నారు. మనమంతా గాంధేయ మార్గంలో ముందుకు వెళ్లి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. మహాత్ముడి ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. సి. కార్పొరేషన్ ఈ డి ఖలీల్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి,డీపీఆర్ఓ ఎం.ఏ.రషీద్, వ్యసాయ అధికారి జాన్ సుధాకర్,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది,వార్డెన్ మాసూద్,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన
## మున్సిపల్ చైర్‌పర్సన్: విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్



**చేవెళ్ల, అక్టోబర్ 2:(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో 3.6 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు వాణి ప్రకాష్, చంద్రమౌళి, రాధా బాలకృష్ణ, నూర్జహా బేగం తౌఫిక్, కోఆప్షన్ సభ్యులు మహమూద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత
### మున్సిపల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్



**చేవెళ్ల /శంకర్ పల్లి 2: (నినాదం న్యూస్):** మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేవలం మొక్కలు నాటితే సరిపోదని చెట్లుగా ఎదిగేంత వరకు పరిరక్షించినప్పుడే బాధ్యత నెరవేరినట్లని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి
### ఘన నివాళులర్పించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ సుందరయ్య కాలనీలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్ముడి జయంతి సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి ఉన్నా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింస ఉద్యమాలను కొనియాడారు. ఈ రోజున ప్రపంచ అహింసా దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. భారత ప్రజల స్వాతంత్ర్యకల అహింసా మార్గంలో మహాత్ముడి అడుగుజాడల్లో సిద్ధించడం వలన దేశ ప్రజలందరికీ మహాత్మా గాంధీ జాతిపితగా పేరుగాంచారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాల్ మహమ్మద్, దండే రాజు, శ్రీనివాస్ గౌడ్ , హర్భజన్ సింగ్, సంజు, బుజ్జి , సుందరయ్య కాలనీ ప్రెసిడెంట్ ఏడుకొండలు, కిషోర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాత్ముడు చూపిన
# అడుగుజాడల్లో నడవాలి
#### చేవెళ్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**చేవెళ్ల అక్టోబర్ 02( నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సహకార సంఘం చైర్మన్ దేవర వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ హిమబిందు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధనలో గాంధీ పాత్ర మరువలేనిదని, భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడని కొనియాడారు.ప్రతీ ఒక్కరు ఆ మహనీయుడి ఆశయ సాధ నకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి తదుపరి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం మీది పెంటయ్య, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు,డైరెక్టర్ల మహమ్మద్ అనీఫ్ రాములు, ను సన్మానించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు వసంతం,బండారి ఆగిరెడ్డి,మాజీ ఉప సర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి,మహమ్మద్ చాన్ పాషా,లాకెత్,చాకలి నారాయణ,గ్రామపంచాయతీ సెక్రెటరీ,మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**సిర్పూర్, అక్టోబర్ 02(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బుధవారం మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కౌటాల మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో సంఘం గౌరవ అధ్యక్షులు వొజ్జల వెంకటేశ్వర్, కార్యదర్శి గోపిశెట్టి అనిల్, ఎల్క మురళి, ఎల్క వెంకటేశ్వర్, కోశాధికారి రాచకొండ ప్రశాంత్, గుండా వెంకన్న, బోనగిరి శ్రీనివాస్, గర్రెపెల్లి శ్రవణ్, పుల్లూరి శ్రవణ్, ఎల్క శ్రీను, కన్నెపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యంత సభ్యత్వాలు
## పొందిన తెలంగాణ మహిళా కాంగ్రెస్
#### రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్



**చేవెళ్ల అక్టోబర్ 01 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ 30 వేల సభ్యత్వాలను పూర్తి చేసిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ స్పష్టం చేశారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సుమారు 30వేల పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం పట్ల ఆమె మండలాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లను అభినందించారు. జిల్లాలోని అన్ని మండలాలలో మహిళా కాంగ్రెస్ పటిష్టంగా ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మహిళా నేతలంతా సమరోత్సహంతో ముందుకు సాగారని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నుంచి మహిళా కాంగ్రెస్ చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎన్నో పోరాటాలు నిర్వహించామని ఆమె చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే, ప్రధాన కార్యదర్శి కేసి.వేణుగోపాల్, మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు జిల్లాలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రశంసించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, దీనికి నిదర్శనమే సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలని తెలిపారు. సభ్యత్వ నమోదుకు సహకరించిన రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు జ్యోతి బీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేసిన ఎంపీ ఈటెల రాజేందర్

### జాతిపిత మహాత్ముడి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన జగదీశ్వర్ రెడ్డి సోదరులను అభినందించిన ఎంపీ





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం, రావి నారాయణరెడ్డి నగర్ సరిహద్దులోని అన్నపూర్ణాదేవి ఆలయ సమీపంలో జగదీశ్వర్ రెడ్డి సోదరులు ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహావిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ శేఖర్ యాదవ్, భరత్ సింహారెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మహా త్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పార్ల మెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అన్నపూర్ణాదేవి ఆలయ సమీపంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన జగదీశ్వర్ రెడ్డి సోదరులను అభినందించారు. నేటి యువతరం, రాజకీయ నేతలందరూ గాంధీజీ చూపిన మార్గంలో నడుచుకోవాలని శాంతి మార్గాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఎంతటి తీవ్రమైన శత్రుత్వము, ఘర్షణ వాతావరణనైనా శాంతి మార్గంలో సహ నంతో పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా ఎంపీ వివరించారు. మహాత్ముడు చూపిన శాంతి, అహింసా సిద్ధాంతంతో మనిషి కోపాన్ని దహించి వేస్తుందని స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని ఈటెల రాజేందర్ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన జగదీశ్వర్ రెడ్డి అతని సోదరుడు మహేష్ రెడ్డి, ఇతర నేతలు నరేందర్ రెడ్డి, మహదేవపురం అసోసియేషన్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.





# కుల వివక్షను నిర్మూలించడమే కెవిపిఎస్ లక్ష్యం

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి,దినకర్.

**ఆసిఫాబాద్ అక్టోబర్ 02(నినాదం న్యూస్ ):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్.) కొముురం భీమ్ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (కేవీపీఎస్) బుధవారం రోజున,26వ ఆవిర్భావదినోత్సవన్ని జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం. దినకర్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కోసం,కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరానితనం కుల వివక్ష కు వ్యతిరేకంగా ఒక చారిత్రక అవసరంగా కేవీపీస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనం పై వందలాది గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలచే సర్వేలు, అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసి గుర్తించడం జరిగిందన్నారు.వందల సంఘాల ఐక్యం చేసిందని ఆయన అన్నారు. ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ సంఘానికి దక్కిందన్నారు .2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత,గిరిజన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని, కెవిపిఎస్ అనేక సంఘాలను కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించింది అన్నారు.మంచిర్యాల జిల్లాలో దళితులపైన జరిగిన దాడులు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలబడిందన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పెరిగిన ధరలకు అనుగుణంగా వారి బడ్జెట్ పెంచాలని అనేక పోరాటాలు సర్వేలు నిర్వహించామన్నారు.దళితులపై జరుగుతున్న



దాడులకు అరికట్టేందుకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు కై పోరాడుతున్నామన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, పరువు హత్యలకు అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారులు,డప్పు కళాకా రులు సమస్యలు సాధన కోసం ఉద్యమించింది అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటిన నేటికీ గ్రామాల్లో కుల వివక్ష కొనసాగుతుందన్నారు. వీటిని అరికట్టాల్సిన పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం నిర్లక్ష్యం చేయడం వలన ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని, పూర్తి స్థాయిలో ఎస్సి ఎస్టీ లకు న్యాయం జరగడం లేదన్నారు. వివక్ష ను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని కోరారు. కార్యక్రమంలో కేవిపిస్ జిల్లా నాయకులు ప్రసాద్.రామయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు.రాజేందర్. డివైఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు టికనంద్.కార్తీక్ నాయకులు తిరుపతి. మనోహర్.నిఖిల్. శ్రావణి.శ్రీకాంత్.రాజు.మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సిర్పూర్, అక్టోబర్ 02(నినాదం న్యూస్): సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బుధవారం మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కౌటాల మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు వొజ్జల వెంకటేశ్వర్, కార్యదర్శి గోపిశెట్టి అనిల్, ఎల్క మురళి, ఎల్క వెంకటేశ్వర్, కోశాధికారి రాచకొండ ప్రశాంత్, గుండా వెంకన్న, బోనగిరి శ్రీనివాస్,



గర్రెపెల్లి శ్రవణ్, పుల్లూరి శ్రవణ్, ఎల్క శ్రీను, కన్నెపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో

# బతుకమ్మ సంబరాలు



**ఆసిఫాబాద్ అక్టోబర్ 02(నినాదం న్యూస్ ):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో యంగ్ ఉమెన్స్ కమిటీ,, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, అను నినాదంతో యంగ్ ఉమెన్ జిల్లా కన్వీనర్ చాపిడి శ్రావణి అధ్యక్ష తన బతుకమ్మ సంబరాలు నిర్వహించినారు , ఈ బతుకమ్మ సంబరాలకి ముఖ్య అతిథిగా జ్యోతి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు హాజర య్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళల పైలైంగిక దాడులు రోజురోజుకు పె రుగుతున్నాయని,ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, మహిళలకు ,అమ్మాయిలకి రక్షణ కల్పించాలని కోరారు. మహిళలు,అమ్మాయిలపై జరుగుతున్న అత్యాచారాలపై ప్రభుత్వాలు చట్టాలని పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు, అంతేకాదు విద్యార్థులు చదువుకున్న దశలో బాల్య వివాహాలు చేసి వారి బంగారు భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని అన్నారు, అ అమ్మాయిలు అనేక రంగాలలో ముందుకు వచ్చి ప్రథమ స్థానం లో నిలవాలని వారి లక్ష్యాలని చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు, అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించి ముగించారు, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికనంద్, గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, యంగ్ ఉమెన్ జిల్లా కో కన్వీనర్స్ కుందురపు మంజుల, చిట్టి, అక్షయ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చటరీ భీం రావ్,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం రాజ్ కుమార్, వడ్లూరి శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి, జిల్లా నాయకులు తిరుపతి, మనోహర్ రాజు, పూజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో

# మహాత్మా గాంధీ జయంతి



**కాగజ్ నగర్ అక్టోబర్ 2 (నినాదం న్యూస్ ):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదిలాబాద్ పార్లమెంట్ కాగజ్నగర్ లోని గాంధీ చౌక్ లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు మాజీ అధ్యక్షులు సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుల్లపల్లి ఆనంద్ నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు చూపిన అహింస, శాంతి , సన్మార్గంలో ఆయన చూపిన బాటలో బాపూజిని ఆదర్శంగా తీసుకొని అందరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లూరి శంకర్, ఎలమంచిలి శ్రీనివాస్, వాసు,మక్బూల్ ,గులాబ్ రావు , సురేందర్ , ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద మద్యపాన నియంత్రణ మంచి భవిష్యత్తుకు నాంది

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 02 (నినాదం న్యూస్):** స్వచ్ఛందంగా మద్యపానాన్ని నిషేధించడం, నియంత్రించడం మంచి భవిష్యత్తుకు నాంది అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి డి.సి.పి. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావు తో కలిసి పూలమాల వేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ అహింస, శాంతి మార్గాల ద్వారా అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కలిగిన దేశాన్ని అందించారని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ నిర్మాణంలో లాల్ బహదూర్




శాస్త్రి ముఖ్య పాత్ర పోషించారని, వివిధ మంత్రి పదవులలో వినూత్న సంస్కరణలు, ఆర్థిక విధానాల ద్వారా దేశాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మనిషి ఆలోచన, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయేలా చేసి అవాంఛనీయ ఘటనలకు కారణమయ్యే మద్యపానాన్ని నియంత్రించాలని అన్నారు. మద్యం త్రాగడం వలన మానసిక స్థితిలో ఇబ్బందులు ఏర్పడి విచక్షణా జ్ఞానం లోపించి, విపరీత ఆలోచనలతో నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంటుందని, నేరప్రవృత్తి పెరిగే అవకాశం ఉంటుందని, మద్యం, డ్రగ్స్ నియంత్రించాలని అన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జిల్లాలోని దండేపల్లి మండలం నుండి స్వచ్ఛంద మద్యపాన నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛంధంగా నిర్వహించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలువాలని, ఒక సంవత్సరం పాటు మద్యపానం చేయకుండా స్ఫూర్తినివ్వాలని అన్నారు. ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పథకంలో పొందుపరిచిన అనేక అంశాల ద్వారా ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని అన్నారు. విద్య, వైద్యం అంశాలపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని బాలబాలికలు ఖచ్చితంగా చదువుకునేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడంతో పాటు అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మద్య పానాన్ని నిషేధించడం, నియంత్రించడంతో ఆరోగ్య స్థితిగతులలో మార్పులు వస్తాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని, ఇదే పద్ధతిని కొనసాగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి / షాదిముబారక్ చెక్కులు అందజేశారు. అంతకు ముందు దండేపల్లి మండలం లింగాపూర్లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు సంబంధించి 25 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో గ్రామీణ నీటి సరఫరా (ఎం.బి.) ఇంజనీరింగ్ విభాగం ద్వారా మంజూరైన ఓవర్హెడ్ సర్వీస్ రిజర్వాయర్, 1 కోటి 15 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా మంజూరైన మరమ్మత్తులు, భౌతిక మౌళిక సదుపాయా లకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల తహశిల్దార్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## నమః ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్



**బెల్లంపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** సమాజంలో అనగారిన వర్గాల ప్రజల కోసం స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి సేవలందించడానికి కృషి చేస్తున్న నమః ఫౌండేషన్ సభ్యులకు బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పాత బస్టాండు వద్ద నమః పౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థను బెల్లంపల్లి న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వారు చేస్తున్న సేవలు హర్షణీయమని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు నమః ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తు,భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు,గ్రామీణ ప్రాంతాలలోని గిరిజనులకు ఫౌండేషన్ సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పున్నం చంద్రు,యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బాల సంతోష్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు రేణిగుంట్ల శ్రీనివాస్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్ష,కార్యదర్శులు విద్యాసాగర్,పాత భాస్కర్,నమః కమిటీ సభ్యులు కొడిపాక శ్రీనివాస్,కంభంపాటి శ్రీనివాస్,బుగ్గ దేవాలయం మాజీ చైర్మన్ సంతోష్,వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నింటికి ఒకటే ఫ్యామిలీ డిజిటల్ కార్డ్

## మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు





**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 02 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టే పథకాలు అర్హులైన వారికి అందించడంలో భాగంగా అన్నింటికీ ఒకటే ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కొరకు పైలెట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించిన మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సర్వే నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ పైలెట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కొరకు మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలం అల్లిపూర్ గ్రామం, మంచిర్యాల పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డు- అశోక్ రోడ్, బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలం లంబడితండా (కె) గ్రామం, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు టేకులబస్తి, చెన్నూర్ నియోజకవర్గంలో చెన్నూర్ మండలం సంకారం, చెన్నూర్ మున్సిపల్‌పరిధిలో 5వ వార్డులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారిరాములు, బెల్లంపల్లి నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూర్ నియోజకవర్గనికి జిల్లా ప్రజా పరిషత్‌ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 5 రోజుల పాటు సర్వే పూర్తి చేయాలని, 9వ తేదీన వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి 10వ తేదీన జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబం కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఒకేసారి పూర్తి వివరాలు సేకరించాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారి నుండి వివరాలు సేకరించాలని, కుటుంబంలో వయస్సు రీత్యా పెద్దవారైన మహిళను కుటుంబ పెద్దగా నిర్ణయించి మిగిలిన వారిని ఆ వ్యక్తితో కలిగిన సంబంధంతో సహా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వివరాల నమోదు, ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లుయితే బృంద సభ్యులు వారి పరిధిలో గల మున్సిపల్‌కమీషనర్ / మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించాలని తెలిపారు. ముందుగా జాబితా ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి జాబితాలో ఉన్న పేర్లు, వివరాలు సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినవారి పేర్లు నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలని, ఉమ్మడి కుటుంబంలో పెళ్లి అయిన వారు ఉంటే వేరుగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పైలెట్ ప్రాజక్టు సర్వేపైప్రజలకు తెలిసే విధంగా టాం-టాం, ప్రచార విధానాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి, సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం సర్వే విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 149 పశువుల అక్రమ రవాణా



**కాగజ్ నగర్ అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** మహారాష్ట్ర నుంచి పలువురు దళారులు నాలుగు కంటైనర్ల లో ఒక 149పశువులను రవాణా చేస్తుండగా బుధవారం వేకుజామున పెంచికల్పేట్ ఎస్సై మహేందర్ పట్టుకున్నారు. ఇద్దరు డ్రైవర్లు పరారీలో ఉన్నారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రలోని గద్చడలి ఏరియాలో పలువురు దళారులు నాలుగు కంటైనర్ల లో 149పశువులను నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అంతర్ రాష్ట్ర రహదారి నుంచి హైదరాబాద్కు తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు పోలీసులు ఆ నాలుగు వాహనాలను స్వాధీన పరుచుకున్నారు .అందులోని 21 పశువులు మృతి చెందగా మిగతా128 పశువులను కాగజ్ నగర్ మండలంలోని కోసిని గోశాలకు పోలీసులు తరలించారు .మహారాష్ట్రకు చెందిన షఫీ ,కృష్ణభసిరం, సో హెచ్ షరీఫ్, నదీమ్ షేక్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు .ఇద్దరు డ్రైవర్లు ఫరారులో ఉన్నట్లు ఎస్సై వివరించారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక
# అధ్యక్షులుగా కుంభాల రాజేష్



**బెల్లంపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక ఎస్ సి కమ్యూనిటీ హాల్ లో స్థానిక అన్ని దళిత కులసంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.సభ్యులందరి అభిప్రాయం మేరకుమల్లారపు చినరాజం,సముద్రాల మురళిల ఆధ్వర్యంలో నూతన కమిటీనిఎన్నుకున్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి నూతన అధ్యక్షులుగా కుంభాల రాజేష్,ముఖ్య సలహాదారులుగా పులాల రవికుమార్,గౌరవ సలహాదారులుగా మల్లారపు చినరాజం,బుక్యా రాములు నాయక్,గౌరవ అధ్యక్షులుగా సముద్రాల మురళి,ప్రధాన కార్యదర్శిగా రత్నం ఐలయ్య,కోశాధికారిగా గొడిసెల శ్రీహరి,సలహకమిటి సభ్యులుగా దుర్గం గోపాల్,ఉంద్రాల్ల మల్లయ్య,డిఆర్ శ్రీధర్,బండి ప్రసాద్,కమ్మరి భీమయ్య,మంతెన కొమురయ్య,బానోత్ రవినాయక్,ఉపాధ్యక్షులుగా కుష్నపెల్లి రాజలింగు,గొడిసెల చంద్ర మౌళి,బుర్స గోపాల్,సోత్కు శ్రీనివాస్,దాసరి ప్రతాప్,కాంపెల్లి శంకర్ బాబు,కార్యదర్శులుగా దుబాసి రవి,మద్దెల గోపి,రంగ ప్రశాంత్,దుర్గం చక్రవర్తి,డొలే సురేష్,ప్రచార కార్యదర్శులుగా పైడిమల్ల చంద్రశేఖర్, కాంపెల్లి సతీష్,జంజర్ల రవిరాజ్,కార్యవర్గ సభ్యులుగా ఉంద్రాల రవి, బొల్లి వంశీ తదితరులను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## ఘనంగా ఎంగిలి బతుకమ్మ వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (నినాదం న్యూస్): సూర్యాపేట పట్టణం లోని 22వ వార్డులో ఎంగిలి బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు . తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ చరిత్రను పాట రూపంలో తెలియజేస్తూ సందడి చేశారు.

# తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

## టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ నాతర స్వామి

**బెల్లంపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ 2సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2వ వార్షికోత్సవ వేడుకలు తిలక్ స్టేడియం మైదానంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,ఉపాధ్యాయురాలు ఎర్ర సువర్ణ లు హాజరై వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఇదేవిధంగా భవిష్యత్తులోను బెల్లంపెల్లి నియోజకవర్గంలోని పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని,అందుకు తోడుగా ప్రభుత్వం నుండి,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఆయనతో మాట్లాడి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ మొదటగా నలుగురితో ప్రారంభమై ప్రస్తుతం106మంది సభ్యులు ఉండడం,వారంతా ప్రతినెలా 200రూపాయలు జమ చేస్తు,అసోసియేషన్ నిధులతో అనేక సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు.ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందినప్పటికీ వాకర్స్ అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం హర్షనీయమన్నారు.అసోసియేషన్ సభ్యులు,వారి కుటుంబ సభ్యులంతా ఆ భగవంతుడి ఆశీర్వాదంతో నిత్యం ఆరోగ్యంగా ఉండాలని,సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగి పోవాలని కోరారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు గిల్లి రవికుమార్ కూతురు చతుర్విధ ప్రభుత్వ కోటాలో ఎంబిబిఎస్ ఉచిత సీటు సాదించిన సందర్భంగా ఆమెను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరికీ వార్షికోత్సవం సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కంటెవాడ నగేష్ కుమార్,రత్నం రాజం,రంగ రామన్న,గెల్లి జయరాం యాదవ్,అరిగే రాజకుమార్,కోడి రమేష్,సంతోష్,భోగ శ్రీనివాస్,గంట శ్రీనివాస్, కందుల శ్రీనివాస్,ముత్తె వెంకటరాజం,కందుల సత్తయ్య,పురుషోత్తం సార్దా,గంగిశెట్టి శ్యాం,చక్రపాణి,కొడిపాక శ్రీనివాస్,ఎలుక వెంకటేష్,విద్యాసాగర్,పాత భాస్కర్,బాల సతీష్,కర్జన్ రమేష్,లింగాల రాజేశం,నాగుల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు....





**బెల్లంపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు స్థానిక ప్రభుత్వ కార్యాల యాలలో,అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. బెల్లంపల్లి ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్ డి ఓ హరికృష్ణ,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జ్యోత్స్న,కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,పాత జిఎం కార్యాలయం చౌరస్తా వద్ద బిజెపి నాయకులు అమురాజుల శ్రీదేవి,కొయ్యల ఏమాజి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పున్నం చంద్రు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వారు మాట్లాడుతు భారత దేశ స్వాతంత్ర్య సాధనలో శాంతియుత మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమం ఎగిసిపడేలా సేవలందించిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.కార్యక్ర మంలో కౌన్సిలర్ లు తుంగపిండి సుజాత,కెమిశెట్టి సరిత,అస్మా షేక్, పోతురాజుల లీల,సూరం సంగీత,నీలి కృష్ణ,నాయకులు తోంగల మల్లేష్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు డికొండ రాయలింగు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,సీనియర్ నాయ కులు కేశవరెడ్డి,దూది ప్రకాష్, ముడిమడుగుల శ్రీనివాస్,నవీన్ కుమార్,నర్సింగ్,రాములు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పుల్లూ రు వెంకటేశ్వర్లు,జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, కోడిపాక విద్యాసాగర్,పాత భాస్కర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బాల సంతోష్, కార్యదర్శులు నాగభూషణం, కొడతాల బాలప్రసాద్, కోశాధికారులు సిహెచ్ గణపతి, తంతుల సత్యనారాయణ,బాల ప్రశాంత్, నల్మాసు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తి మాని సక్రమైన మార్గంలో పయనించాలి....

## తాండూరు సిఐ కుమార స్వామి...



**బెల్లంపల్లి అక్టోబర్ 2 (నినాదం న్యూస్):** పాత నేరస్తులు,రౌడీషీటర్లు తమ నేరప్రవృత్తిని మానుకొని సక్రమమైన మార్గంలో పయనించాలని తాండూరు సిఐ కుమారస్వామి సూచించారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశానుసారం,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ల సూచనల మేరకు తాండూరు సిఐ కార్యాలయ ఆవరణలో పాత నేరస్తులు,రౌడీషీటర్లకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు నేర ప్రవృత్తి మానుకొని సన్మార్గంలో నడవాలని,తద్వారా కుటుంబంలో వెలుగులు నిండుతాయని,పిల్లల భవిష్యత్తు సైతం మంచి మార్గంలో వెళ్లే అవకాశం ఉంటుందన్నారు.తెలిసి తెలియక జరిగిన కొన్ని సంఘటనలతో జీవితాల్లో చీకట్లు నింపాయని,మళ్లీ వెలుగుల వైపు వెళ్లేందుకు తమ పోలీసు శాఖ తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.పోలీసు శాఖ సూచనలు పాటించకుండా పాతదారిలో వెళితే మాత్రం క్షమించేది లేదని చట్టపరమైన చర్యలు ఉంటాయని,పిండి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.నేరస్తులు తమ తొందరపాటులో నేరాలు చేయడంతో వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్ను దృష్టిలో ఉంచుకుని మారాలని సూచించారు.రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్ను కూడా నాశనం చేస్తుందన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.రౌడీ షీట్ రికార్డ్లో వారు చేసే మంచి పనులు కూడా నమోదు చేస్తామన్నారు.పూర్తిగా మారినట్లు సమాచారం మేరకు రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్ఐ కిరణ్ కుమార్,కన్నెపల్లి ఎస్ఐ గంగారాం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా వాలీబాల్ అధ్యక్షుని
# జన్మదిన వేడుకలు ....



సుల్తానాబాద్, అక్టోబర్ 02 (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్య క్షుడు జూపల్లి తిరమల్ రావు జన్మదిన వేడుక లు సుల్తానాబాద్ మండలంలోని నర్సయ్య పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కన్నా రమేష్ ఆ ధ్వర్యంలో తిరుమల్ రావు జన్మదిన వేడుకలు జిల్లాలోని పలు గ్రామాలలో నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. తిరుమల్రావు జీవితంలో ఉన్న త స్థాయికి ఎదగాలని రాష్ట్రస్థాయిలో వాలీబాల్ క్రీడకు తన సేవలు అందించాలని పలువురు అ న్నారు. ఈ కార్యక్రమంలో పడాల అజయ్ గౌడ్, జూపల్లి సందీప్ రావు, భూమేష్, దాసరి రాజ య్య,వాలీబాల్ క్రీడాకారులతో పాటు తిరుమల్ రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మంథనిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**మంథని టౌన్ అక్టోబర్ 02 (నినాదం న్యూస్)** మంథని పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సి పల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం స్వచ్ఛత హీ సేవ కార్యక్రములో భాగంగా మునిసిపల్ పారిశుధ్య సిబ్బందిని శాలువాలతో సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యం, అహింస ,సామరస్యం, సమానత్వం అనే సిద్ధంతాలతోనే బాపూజీ జీవి తం కొనసాగిందన్నారు.కార్యక్రమంలో ఇంచార్జ్ మునిసిపల్ కమిషనర్ ఎన్. మనో హర్, కౌన్సిలర్లు వి.కె. రవి,గుండా విజయ లక్ష్మి, కుర్ర లింగయ్య,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వేడుకలు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే గాంధీ చౌక్ లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి కొమురవెల్లి విజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు నలమాసు ప్రభాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు ఒల్లాల సత్యనారాయణ, వైశ్య సంఘం నాయకులు కొత్త శ్రీనివాస్, రాచర్ల నాగరాజు కొమురవెల్లి తిరుపతి కుక్కడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో..

మంథని పట్టణంలో బిజెపి నాయకులు మహాత్మా గాంధీ, , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్ మంథని పట్టణ అధ్యక్షుడు సంతోష్, రామగిరి మండల ఇన్చార్జి చిలువేరు సతీష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్ ఎడ్ల సాగర్ పాల్గొన్నారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో
# గాంధీ జయంతి



**చౌటుప్పల్,అక్టోబరు 02(నినాదంన్యూస్):** చౌటుప్పల పురపాలక కేంద్రంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలందరూ మహాత్మా గాంధీ చూపిన దారిలో నడవాలని శాంతి అహింస మార్గమే సమాజానికి మేలు చేస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జినిమంజుల, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిల్ల సంధ్య, పోలోజు శ్రీలత,వనం మమత, తూర్పునూరు భవాని, నిమ్మల ఆండాలు, పోలోజు నీరజ, గంజి విజయలక్ష్మి, డాక్టర్ గుండు సుజాత గుండు రూపాని, గొల్లపూడి ప్రమీల, సంగిశెట్టి చందన, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధాలు అమలైతేనే ఆనందం



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాల్ పోస్టర్స్, రైటింగ్స్ వంటి వాటిని నిషేధిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఉత్తర్వులు జారీ చేయడం స్వాగతించదగ్గ చర్య. అయితే, ఈ ఆదేశాలను కచ్చి తంగా అమలు చేసేలా కింది అధికారులు చర్యలు తీసుకోవాలి. లేకపోతే, మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే. ఇదే కనుక అమలైతే, మహానగరం బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. సుందరీకరణే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఇలా ముందుకు వెళ్లడం అభినందనీయం. అలాగే, అనేక కూడళ్లలో పరిసరాల పరిశుభ్రత కోసం దోమల నివారణ, మురికివాడల అభివృద్ధి, స్వచ్ఛత పచ్చదనం కార్యక్ర మాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. అనుమతి లేకుండా గోడలపై రాతలు రాసిన, పోస్టర్లు అతికించిన సంస్థలు, వ్యక్తులపై భారీ జరిమానాలు విధించాలన్న నిర్ణయమూ హర్షణీయం. ఆయా ఇండ్ల యజమానులు నిర్మాణ, తదితర వ్యర్థాలను రోడ్లపైనే వదలడం క్షమార్హం కాదు. రోడ్లు తవ్వేసి, వాటిని పూడ్చకుండా అడ్డ దిడ్డంగా వదిలేయడమో లేదా మట్టి కుప్పలుగా వుంచడమో చేయడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. సుందరీకరణ విషయంలో ప్రజలంతా ఎవరికి వారు తమ బాధ్యతను గుర్తెరగాలి.



**నేదునూరి కనకయ్య,**
**రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**హైదరాబాద్9440245771**

# గాంధీ అంటే మన జాతిపిత



గాంధీ అంటే విగ్రహం కాదు..!
ఆగ్రహం అసలే కాదు..!
గాంధీ అంటే నిగ్రహం..!
గాంధీ అంటే సత్యాగ్రహం..!!

గాంధీ అంటే గతం కాదు..!
మతం అంతకంటే కాదు..!
గాంధీ అంటే సత్యం..!
గాంధీ అంటే జాతి అభిమతం..!!

గాంధీ అంటే విధ్వంస నాదం కాదు..!
ప్రకృతిని ధ్వంసంచేసే వాదం అసలే కాదు..!
గాంధీ అంటే అహింసా నినాదం..!!
గాంధీ అంటే శాంతియుత సంవాదం..!!

గాంధీ అంటే కులంతత్వం కాదు..!
వర్గతత్వం కానే కాదు..!
గాంధీ అంటే మానవత్వం..!!
గాంధీ అంటే సమానత్వం..!!

గాంధీ అంటే నిర్బంధం కాదు..!
దిగ్బంధం అసలే కాదు..!
గాంధీ అంటే ఉద్యమం..!!
గాంధీ అంటే స్వాతంత్ర్యం..!!

గాంధీ అంటే వ్యక్తి కాదు..!
ముక్తి కానే కాదు..!
గాంధీ అంటే యుక్తి..!!
గాంధీ అంటే అచంచల శక్తి..!!

గాంధీ అంటే వాదన కాదు..!
రోధన కానే కాదు..!
గాంధీ అంటే బోధన..!!
గాంధీ అంటే సత్యశోధన..!!

గాంధీ అంటే పిల్లల తాత కాదు..!
రాజకీయ దూత కాదు..!
గాంధీ అంటే విప్లవవిజేత..!!
గాంధీ అంటే మన జాతిపిత..!!



**బి.ప్రభాకర్ రెడ్డి,**
**టీచర్,మహాదేవపూర్, జయశంకర్-భూపాలపల్లి 7569975383**